జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, మే 23, 2024 పేజీలు : 05



## రోడ్డు పై ధాన్యం ఆరబోత...




వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం
మక్కజొన్న పట్టుకొని రోడ్డుపై వదిలేస్తున్న బెండ్లు
రోడ్డుపై పరుదలు లెవకుండా బండలు
గమనించక రాత్రి వేళల్లో ప్రమాదాలు




# పంటల బీమా.. రైతులకు ధీమా

- ఫసల్ బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జాగ్రత్తగా పంటల వివరాలను నమోదు చేయాలి
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి
- అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మే 22, (ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపైపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. పంటల బీమాతో రైతులకు ఎంతో ధీమా ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీని ద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చెల్లిస్తాయని వివరించారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా పథకంలో మిగతా 2లో..

## ఇక టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**



జగిత్యాల ప్రతినిధి, మే 22 (ప్రజాజ్యోతి) : టీఎస్ స్థానంలో టీజీని తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులను ఆదేశించారు. టీఎస్ స్థానంలో టీజీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే టీఎస్ మిగతా 2లో..

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పెద్దపల్లి జిల్లాలో 6098 మంది అభ్యర్థులకు 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి
- ఉదయం 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలో అనుమతి ఉండదు
- పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కు అనుమతి లేదు
- సి.సి. కెమెరాలు, పోలీస్ బందోబస్తులో పరీక్ష నిర్వహణ
- అభ్యర్థులు ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్ళి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలి
- గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -22: జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు మిగతా 2లో..



# ఇక టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

స్థానంలో టీజీని వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలుబడ్డాయని తెలిపారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, వెబ్ సైట్లు, ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ స్థానంలో టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్ లైన్ ఫ్లాట్ ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లు అన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీనిగా మార్చాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ స్థానంలో టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్నీ శాఖల అధికారులు నివేదికలు పంపాలని, ఈ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# రచ్చపల్లి దోబి ఘాట్ లో పోస్తున్న చెత్తను నిలిపివేయాలి



మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : మంథని మున్సిపాలిటీ చెత్తను వాహనాల ద్వారా మండలంలోని రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ కి కేటాయించిన దోబీ ఘాట్ చెరువు స్థలంలో పోయడాన్ని నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. స్పెషల్ ఆఫీసర్ కు, రచ్చపల్లి గ్రామ సెక్రటరీ కి ఏలాంటి సమాచారం ఇవ్వకుండా మున్సిపాలిటీ చెత్త ను ట్రాక్టర్ల ద్వారా దోబీ ఘాట్ వద్ద డంప్ చేయడం సరికాదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. దోబీ ఘాట్ లో చెత్తను డంప్ చేయడాన్ని గ్రామ సెక్రటరీ, మాజీ సర్పంచ్ గమనించి ట్రాక్టర్ లను నిలిపివేశారు. ఇష్టానుసరంగా ప్రజలు నివసిస్తున్న ప్రదేశం లో మున్సిపాలిటీ చెత్త ను రచ్చపల్లి కాలనీ లో డంప్ చేయడాన్ని మాజీ సర్పంచ్ కనవేనా శ్రీనివాస్, గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు.

## ఉరివేసుకొని స్వర్ణకారుడి ఆత్మహత్య
# కుటుంబంలో విషాద ఛాయలు



సిరిసిల్ల, మే 22, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణానికి చెందిన చింతోజు రమేష్ (46) అనే స్వర్ణకారుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే మృతుడు రమేష్ కోర్టుకు ఎదురుగా ఉన్న ఓ హార్డ్వేర్ షాపును నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొద్ది రోజుల నుండి రమేష్ వ్యాపారం దెబ్బతింటూ వస్తుండగా, బ్రతుకుతెరువు కోసం సుమారు 15 లక్షల నుంచి 20 లక్షల దాకా అప్పులు చేశాడు. ఈ క్రమంలో చేసిన అప్పులు ఎలా తీర్చాలో అనే మనస్థాపంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో రమేష్ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. తండ్రి మృతదేహం వద్ద చిన్నారుల రోదనలు చూసి అక్కడ ఉన్నవారిని కంటతడి పెట్టించింది. పిల్లలు అతి చిన్న వయసులో తండ్రిని కోల్పోయి ఇలా వీధిన పాలు పడడంతో పట్టణంలో కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## కారు డాక్టర్ మొబైల్ అప్లికేషన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, మే 22, (ప్రజాజ్యోతి): దుబాయ్ లోని ఆదాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీకి చెందిన సాయికి కార్ డాక్టర్ మొబైల్ యాప్ అప్లికేషన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎన్నారైలు, గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి జూన్ 9న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి వాటిని పరిష్కరించాలని, జిల్లాలో జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 6098 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడ అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్, టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. గ్రూప్-1 పరీక్ష ప్రశ్నా పత్రాలు రెండు సెట్లు పరీక్షకు 2 రోజుల ముందు జిల్లాకు వస్తాయని, వాటిని వేర్వేరుగా పోలీస్ స్టేషన్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని, పరీక్ష నాడు ఉదయం ప్రశ్నాపత్రం సెట్ నిర్ణయించడం జరుగుతుందని, అప్పుడు రూట్ అధికారులు పోలీస్ బందోబస్తుతో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పరీక్షల కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్ లను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఓఎంఆర్ షీట్ పై ముందు గానే అభ్యర్థి వివరాలు ప్రింట్ అయి వస్తాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకే అందించేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలో, అదే విధంగా భవనం వద్ద ప్రతి 100 మంది అభ్యర్థులకు ఒక్కరు చొప్పున ఐడెంటిటీ అధికారులను నియమించాలని, ప్రతి అభ్యర్థిని పూర్తి స్థాయిలో చెక్ చేయాలని, మహిళలను పరిశీలించేందుకు మహిళా సిబ్బంది, ప్రత్యేక కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి పూర్వపు విద్యాసంస్థచే ధ్రువీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, అభ్యర్థులు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని రావడానికి వీలులేదని , ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి సైతం సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ప్రతి పరీక్షా కేంద్రం ప్రాంగణంలో సెల్ ఫోన్ డిపాజిట్ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి, పరీక్ష నిర్వహణ సిబ్బంది, అభ్యర్థుల ఫోన్ లు భద్రపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర ఏర్పాట్లు చేయాలని సూచించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కోసం ప్రత్యేక ఇన్విజిలేటర్ లను నియమించాలని, ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, ఎట్టి పరిస్థతుల్లో 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. పరీక్ష ప్రారంభ సమయంలో లాంగ్ బెల్, ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఒంటి గంట కు పరీక్ష ముగుస్తుందని, పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు తప్పని సరిగా వెనక్కి తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్ అధికారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని, ప్రతి హాల్, ప్రాంగణం పూర్తిగా తనిఖీ చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జూన్ 8న ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్, ఇన్విజిలేటర్ లు, సెక్యూరిటి సిబ్బంది, ఐడెంటిటీ అధికారులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్షా హాల్లో సీటింగ్ అరేంజ్మెంట్ కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు హనుమా నాయక్, బి.గంగయ్య, ఏ.సి.పి. క్రిష్ణ, డి.ఈ.ఓ. - డి.మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, చీఫ్ సూపరింటెండెంట్ లు, మునిసిపల్ కమిషనర్ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పంటల బీమా.. రైతులకు ధీమా

మొదటిపేజీ తరువాయి..

గ్రామం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట దిగుబడి ఆధారంగా, వాతావరణ పరిస్థితుల అనుగుణంగా బీమా నిర్ణయిస్తారని తెలిపారు. దీంతో మన జిల్లాలో ఎక్కువగా సన్న కారు, చిన్న కారు రైతులు ఉన్నారని, క్లస్టర్ అప్రోచ్ ద్వారా ఎక్కువ మంది రైతులు లాభపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అలాగే సేంద్రియ వ్యవసాయము ఆధునాతన పద్ధతులపై ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన జెడిఏ బాలు నాయక్ పసల్ బీమా యోజన పథకం పై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు మమతా, ప్రతిభ, భూంరెడ్డి ఈ పథకంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపివోలు కొమురయ్య, పిబి శ్రీనివాస్ పూర్ణచందర్రావు, షబానా సుల్తానా, ఉద్యానవనాధికారులు బి శ్రీనివాసు, జ్యోతి, ప్రతాప్ సింగ్, శ్రీ జగన్మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల వ్యవసాయ అధికారులు బత్తుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, భాస్కర్, వాణి, ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కేడీసీసీ బ్యాంకు సందర్శన**

కరీంనగర్లోని కేడీసీసీ బ్యాంకును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. సీఈఓ సత్యనారాయణ రావు బ్యాంక్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. సీఈవో బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. కేడీసీసీ బ్యాంకు, పిఎసిఎస్ ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు దేశంలోనే ఒక రోల్ మాడల్ గా మారిందని, దీంతో అనేక అవార్డులు వచ్చాయని సీఈఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు. చొప్పదండి పిఎసిఎస్ దేశంలోనే అత్యుత్తమంగా నిలిచిందని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్లు ప్రభాకర్ రెడ్డి, ఉషశ్రీ, పిఎసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, డీజీఎంలు ఏజీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డగా మారిన వృద్ధాశ్రమం



జగిత్యాల, మే 22, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణ పరిధిలోని తారకరామ్ నగర్ లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణానికి నొచుకున్న వృద్ధాశ్రమ భవనం మందుబాబులకు అడ్డగా మారింది. ప్రభుత్వం మారడంతో భవన పనులు ప్రస్తుతం ఆగిపోవడంతో మందుబాబులు ఆ భవనాన్ని నిత్యం మద్యం సేవించడానికి అనుకూలంగా మార్చుకున్నారు. దీంతో ఇబ్బందులు పడాల్సివస్తుందని స్తానిక ప్రజలు వాపోతున్నారు. మద్యం, గంజాయి విచ్చలపిడిగా తాగుతున్నారని అటువైపు వెళ్లాలంటే భయాందోళలకు గురికావాల్సివస్తుందని అంటున్నారు. బహిరంగంగానే మద్యం సేవిస్తున్నా పోలీసులు కనీసం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు దృష్టి సారించి, ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్తానిక ప్రజలు కోరుతున్నారు.

## లోక కళ్యాణానికై శ్రీ లక్ష్మి నరసింహా స్వామి యాగం

సిరిసిల్ల, మే 22, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ బొద్దుల కిరణ్ శాస్త్రి (లక్ష్మీనరసింహపాకులు) వారి అధ్యర్యంలో లక్ష్మీనరసింహజయంతి సందర్భంగా శ్రీ లక్షి నరసింహ స్వామి యాగాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష నరసింహ ఆరాధన, అభిషేకం, తులసీ దళార్చనమూల మంత్ర హోమాలను నిర్వహించారు. ఈ యాగంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పోటీలకు ఖని విద్యార్థి

గోదావరిఖని, మే 22 (ప్రజా జ్యోతి) జాతీయస్థాయి పోటీలకు గోదావరిఖనికి చెందిన విద్యార్థి పల్లె శ్రీకర్ ఎంపిక య్యాడు.నిజాంబాద్ లో ఈనెల 19న జరిగిన రెండవ రాష్ట్రస్థాయి ఉషు పోటీల్లో పల్లె శ్రీకర్ పాల్గొని సండ (ఫైటింగ్ )70కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. మొదటి స్థానం సాధించి శ్రీకర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యాడు.జూలై 27 న కర్ణాటక లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో శ్రీకర్ పాల్గొననున్నాడు. జాతీయ స్థాయి ఊషు పోటీలకు ఎంపిక కావడం పై కోచ్ శివ మహేష్,విక్టరీ షోటోకాన్ కరాటే ప్రతినిధులు మాస్టర్ ఓడ్డేపల్లి సురేష్, ఇన్స్పెక్టర్లు ముక్కెర శేఖర్,బోయపోతు రాము, అభినందిం చారు. హర్షం వ్యక్తం చేశారు.

## హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష



సుల్తానాబాద్ మే 22 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణం లోని మార్కండేయ కాలనీలో గల పెరిగిద్ద హనుమాన్ దేవా లయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రంగంపల్లి గ్రామ కి చెందిన కొండి రమ్య–శ్రీనివాస్ దంపతులు హనుమాన్ దీక్ష స్వాములకు మధ్యాహ్నం బిక్ష పెట్టడం జరిగి నది ఈ సందర్భంగా యువ సంకల్పన ఫౌండేషన్ వ్యవస్థాప కులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా గొప్పది అన్నదానమని అందులో సాక్షాత్తు దేవుని మాల వేసుకుని ఉన్న స్వాములకు అన్నదానం చేయడం వేయి జన్మల పుణ్యమని ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ పవిత్ర దేవాలయమైన పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో ఇంకా ఎవరైనా అన్నదాన కార్యక్రమంలో భాగ్యసములు కావాలనుకుంటే ఇక్కడున్న నిర్వాహకులు సామలను సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్వాములు. జి సంతోష్. నూక రాందాస్. చింతల శ్రీనివాస్ న్యాతరి మహేందర్ గెల్లు మధుకర్ న్యాతరి అంజయ్య బొంకురి ప్రసాద్.. గజబింకర సత్యం. కృష్ణ. రాజు తదితర స్వాములు పాల్గొన్నారు.

## పోస్టింగుల కోసం అభ్యర్థుల ఎదురుచూపులు

మంథని, మే (ప్రజా జ్యోతి) : తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యు కేషనల్ ఇన్స్టిట్యూట్ రిక్రూట్మెంట్ బోర్డ్ గురుకుల టీచర్స్ నోటిఫికేషన్ లో ఇచ్చిన 9210 ఖాళీలను నింపే సదుద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మార్చ్ 4 వ తేదీన అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చి నిరుద్యోగుల జీవితాలలో ఆశలను కల్పించిన ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల కారణం గా పోస్టింగులను ఇవ్వడం కుదరలేదు. అయితే నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు గత మూడు నెలలుగా పోస్టింగ్ ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అభ్యర్థుల పరిస్థితి అటు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేయకుండా ఇటు ప్రభుత్వ పోస్టింగుల ఆలస్యం వల్ల గందరగోళ పరిస్థితి నెలకొంది. గురుకుల అభ్యర్థులు వారి కుటుంబ జీవనం ఆర్థిక ఇబ్బంది లతో సతమతం అవుతున్నారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభం ఉన్నందువల్ల , ఎక్కడ పోస్టింగ్ ఇస్తారో తెల్వక పిల్లల చదువుల కోసం అడ్మిషన్లు తీసుకోవడం కూడా ఇబ్బం దికరంగా మారింది. గురుకుల పాఠశాలల్లో తరగతుల నిర్వహణ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, తెలంగాణ రెసిడెన్షి యల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ రిక్రూట్మెంట్ బోర్డ్, సొసైటీ అధికారులు వెంటనే స్పందించి జూన్ 12 వరకు పోస్టింగ్స్ ఇప్పించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# వెల్లి విరిసిన మత సామరస్యం

**హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు**

**భిన్నత్వంలో ఏకత్వం అని చాటిన ఆటో డ్రైవర్**

**గత 8సంవత్సరాలుగా స్వాములకు భిక్ష ఏర్పాటు**



జమ్మికుంట, మే22( ప్రజా జ్యోతి): లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శం. మరీ ముఖ్యంగా పల్లెల్లో ముస్లింలు, హిందువులు అన్న దమ్ముల్లా కలిసిమెలిసి ఉంటారు... ఎవరికి కష్టం వచ్చినా.. ఒకరికొకరు అండగా ఉంటారు. హిందువుల పండుగల్లో ముస్లింలు.. ముస్లిం ప్రార్ధనల్లో హిందువులు పాల్గొంటారు...హిందూ ముస్లిం భాయి భాయి అని మరోసారి రుజువు అయింది. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ మహమ్మద్ సందాని హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా సందాని మాట్లాడుతూ... సిరిసేడు లో హిందూ ముస్లింలు సోదర భావంతో ఉంటామని హనుమాన్ మాలాదారులకు భిక్ష ఏర్పాటు చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. పేద కుటుంబానికి చెందిన వాడనైన గత ఎనిమిది సంవత్సరాలుగా హనుమాన్ మాల ధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నానని.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో తన కుటుంబం చల్లగా ఉంటుందని ఆర్థికంగా ఎదుగుతూ ఆరోగ్యకరంగా ఉంటున్నామని తెలిపారు.. హనుమాన్ స్వాముల సమక్షంలో శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయం లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు,భజ నలు చేసి అనంతరం పాఠశాల మైదానంలో సుమారు 100 హనుమాన్ భక్తులకు 5రకాల వంటకాలు చేసి భిక్ష ఏర్పాటు చేశామని తాను స్వయంగా భక్తులకు భిక్ష వడ్డన చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు..అనంతరం స్వాముల తో తన పిల్లలతో కలిసి భిక్ష చేశారు... గత కొన్ని సంవత్సరాలుగా కులమతా లకు అతీతంగా హనుమాన్ భక్తులకు భీక్ష ను ఏర్పాటు చేస్తున్న ఆటోడ్రైవర్ మహమ్మద్ సందాని ని గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు అభినందించారు.

# కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్

**మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి**



కథలాపూర్, మే 22(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లకు బోనస్ ఇవ్వడంలో మాట తప్పి బోగస్ హామీ అని నిరూపించిందని బిఆర్ఎస్ నాయకులు మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యానికి క్వింటాల్కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు బోనస్ కోసం ఎదు రుచూస్తుండగా కేవలం సన్న వడ్లకు మాత్రమే వచ్చే సీజన్ నుంచి బోనస్ ఇస్తామని ప్రకటించడం చాలా బాధాకరం అని అన్నారు. రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని ఓట్లు దండుకున్న ప్రభుత్వం నేడు బోగస్ మాటలు చెబుతూ కరెంట్ కోతలు, విధిస్తూ అభివృద్ధి చేసిన తెలంగాణను ఆగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు తడుస్తున్న రైతుల గోస పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం మెడలు వంచి అమలు అయ్యేదాకా పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్య క్రమంలో ఆయన వెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ నాం పెల్లి లింబాద్రి, ఎంపీటీసీ కొండా ఆంజనేయులు, కో ఆప్షన్ రఫీ, మాజీ మండల అధ్యక్షుడు కల్లెడ శంకర్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, ఏజీబి మహేందర్, ఆది రెడ్డి, సబ్బని గంగు, బద్దం మహేందర్, పురుకుటపు గంగారెడ్డి, చెక్క పెల్లి రాజ్ కుమార్, ఇర్ఫాన్, వెంకట స్వామి తదితరులు ఉన్నారు.

# రోడ్డు పై ధాన్యం ఆరబోత వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

**మక్కజొన్న పట్టుకొని రోడ్డుపై వదిలేస్తున్న బెండ్లు**

**రోడ్డుపై పరుదలు లెవకుండా బండలు**

**గమనించక రాత్రి వేళల్లో ప్రమాదాలు**





జమ్మికుంట, మే22( ప్రజా జ్యోతి): రైతులు కష్టపడి పండించిన పంటలు అరబోయడంలో రహదారులను ఉపయోగించడం ద్వారా వాహనదారులకు ప్రతి ఏటా ప్రమాదాలు సంభవించి మరణిస్తున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నప్పటికీ అధికారులు అప్రమత్తం చేస్తు న్నప్పటికీ కొన్ని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నిర్లక్ష్యంతో రోడ్డుపై వారి ధాన్యం, మొక్కజొన్న కాంకులు ఆరబోయ డంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.. రోడ్లపై ధాన్యం ఆరవేస్తూ సామాన్య ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారు... ఎన్నిసార్లు పోలీసులు హెచ్చరికలు జారీ చేసిన కొంత రైతులు మాత్రం వారు చేసేదే చేస్తున్నారు... హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట,వీ ణవంక,ఇల్లందకుంట మండలంలో రైతులు మొక్క జొన్న కంకులు రోడ్ల పై ఎండబోసి అక్కడే మిషన్ ద్వారా జొన్నలు పట్టడం ద్వారా వాహనదారుల కండ్లలో వాటి నుండి వచ్చే బుషి పడి ప్రమాదాలు సంభవిస్తు న్నాయి. అంతేకాక మొక్కజొన్న పాటయిన బెండ్లు కూడా రోడ్డు పై వదిలేసి వెళ్లడంతో రోడ్డు పై బెండ్లు విస్తరించి ద్విచక్ర వాహన దారులకు ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది.. రైతులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ధాన్యాన్ని ఆరబోస్తూ కుప్పలపై కప్పే నల్లటి తాటిపత్రి రాత్రి వేళల్లో కన్పించక, తాటి పత్రి కవర్లు లెవకుండా బండరాయి లు పెట్టడం తో వాహన దారులు ప్రమాదా లకు గరయ్యే ఆస్కారం ఉంది. ముఖ్యంగా ద్విచక్రవాహ నదారులు ప్రమాదాల బారినపడే అవకా శాలున్నాయి. రోడ్లపైన ధాన్యం ఆరబేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాణాలు పోయాక నష్టపరిహారం కోసం పోలీసులు, అధికారులు చర్యలు తీసుకునే బదులు ముందే వారికి హెచ్చరికలు జారి చేసి అవగాహన కలిపించాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత



మెట్ పల్లి ప్రతినిధి మే 22 ( ప్రజా జ్యోతి) : పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని బుధవారం కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మన పల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సమగ్ర అభివృ ద్ధికై కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆయనఅ న్నారు.పట్టణంలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై, శివారు ప్రాంతాల్లో ఎలాంటి మున్సిపల్ లేఅవుట్ పర్మిషన్లు లేకుండా వెలుస్తున్న అక్రమ వెంచర్లపై తగిన చర్యలు తీసుకోవా లన్నారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా పట్టణ ప్రణాళిక ప్రకారం రోడ్ల వెడల్పును సెట్ బ్యాక్ విధానాలను పర్యవే క్షించి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి కమిషనర్ కు సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు సుంకే ప్రసాద్,బర్ల సురేష్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సంతోష్ , సంజీవ్,దినేష్ తదిత రులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

వేములవాడ, మే 22, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. కన్య దాతలుగా రాచకొండ రామ చార్యులు సంధ్య రాణిలు వ్యవహరించారు. రాజన్న ఆలయ స్థాన చార్యులు అప్పల భీమా శంకర్ ఆధ్వర్యంలో అర్చకులు విజయసింహ చారి, రామకృష్ణ చారి, హర్షవర్ధన చారి, రాజన్న ఆధ్వర్యంలో వేద మంత్రాలతో కళ్యాణతంతు నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో సుమారు 1500 పైగా భక్తులు పాల్గొనగా, కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఊడిన టిప్పర్ లారీ టైర్లు తప్పిన ప్రమాదం

వేములవాడ, మే 22, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో బుధవారం ఉదయం బండల లోడ్ తో వెళ్తున్న లారీ వెనుక టైర్లు ఒక్కసారిగా ఊడిపోయాయి. ప్రమాద సమయంలో సమీపంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో కాసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య సంభవించడంతో విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. దీంతో ఆ వాహనానికి మరమ్మత్తులు చేసి అక్కడి నుంచి తరలించే ఏర్పాటు చేశారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ స్వర్ణకారుడు

రాజన్న సిరిసిల్ల, మే 22, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణానికి చెందిన చింతోజు రమేష్(45) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మృతుడు రమేష్ వ్యాపారంలో సుమారు రూ.15 లక్షలు అప్పు చేశాడు. వ్యాపారం అనుకున్న స్థాయిలో ముందుకు సాగక పోవడంతో, చేసిన అప్పులు తీరక తీవ్ర మనస్తాపంతో బుధవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య కల్యాణి, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు పోలీసులు సంఘటన

## నర్సింగాపూర్ మల్లన్న ఆలయంలో పూజరుల నిర్వాకం

**ఆవు దూడను అమ్ముకున్న వైనం**

వేములవాడ, మే 22 (ప్రజాజ్యోతి): చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని మల్లన్న ఆలయంలో ఆవు దూడను పూజారులు అమ్ముకున్న నిర్వాకం బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని పుట్టల మల్లన్న దేవాలయంలో గత నెల రోజుల క్రితం మండలానికి చెందిన ఓ భక్తుడు ఆవు దూడను అప్పగించాడు. ఆలయ ప్రాంగణంలో గత కొద్ది రోజులుగా ఆవు దూడ కనిపించకపోయేసరికి గ్రామస్తులు పూజారులను నిలదీయగా అమ్ముకున్నట్లు వెల్లడించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు పోలీసులు ఆశ్రయించారు. భక్తులు ఎంతో నిష్టగా స్వామివార్లకు ఇచ్చిన కానుకలను పూజారులు కాజేస్తున్నారని ఆరోపించారు.

## మున్నూరుకాపు సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా పోంచెట్టి శంకర్**



రాజన్న సిరిసిల్ల, మే 22, (ప్రజాజ్యోతి): రాజన్నసిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు సంఘం సంఘ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం నామినేషన్లను ఎన్నికల అధికారులు స్వీకరించారు. ఇందులో అధ్యక్ష పదవికి ఒకే ఒక నామినేషన్, ప్రధాన కార్యదర్శి పదవికి ఒక నామినేషన్ దాఖలు వేశారు. అధ్యక్ష పదవికి బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి పదవికి పోంచెట్టి శంకర్ లు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి పదవికి పోంచెట్టి శంకర్ లను ఎన్నికల అధికారులు జిల్లా అడ్ హక్ కమిటి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఎన్నికను ఎన్నికల పరిశీలకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్ ధృవీకరించారు.

# అక్రమ మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మైనింగ్, నీటి పారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ ను అరికట్టాలి**
**అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలి**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -22: జిల్లాలో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవె న్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలని అన్నారు. మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణా పట్ల ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, సమా చారం అందించిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, వెంటనే అక్రమ మైనింగ్ ఇసుక తరలింపు నిలిపివేసేలా చర్యలు తీసుకుంటూ, అక్రమాలకు పాల్పడుతున్న వారిని చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కార్మికుల కష్టాలు తెలుసుకునేందుకే దుబాయ్ వెళ్ళిన ఆది శ్రీనివాస్

**రైతు కష్టాలపై పూర్తి అవగాహన కలిగిన పార్టీ కాంగ్రెస్**
**ప్రజల కష్టాలను గాలికి వదిలేసిన పార్టీ బిఆర్ఎస్**
**డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్**



వేములవాడ, మే 21, (ప్రజాజ్యోతి): ఎడారి దేశంలో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు, వారి స్థితిగతులను తెలుసుకునేందుకు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపులో భాగస్వామ్యమైన గల్ఫ్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపేందుకే తమ నాయకులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దుబాయ్ వెళ్లారని డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బిసి బిడ్డలైన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు విదేశాలకు వెళ్తే బిఆర్ఎస్ నాయకులు ఓర్వడం లేదని మండిపడ్డారు. తమ నాయకులు ఎక్కడ ఉన్నా వారి ధ్యాస, శ్వాస నియోజకవర్గాలపైనే ఉంటుందని, నియోజకవర్గాలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అటు అధికారులను, ఇటు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ ఎల్లప్పుడూ నియోజకవర్గ బాగోగులను పర్యవేక్షిస్తున్నారని గుర్తు చేశారు. మొన్నటికి మొన్న శాత్రాజ్ పల్లిలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబంతో పాటు నిన్నటికి నిన్న వెంకట్రావుపేట గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అటు అధికారులను, ఇటు పార్టీ శ్రేణులను ఆదేశించిన గొప్ప నాయకులు ఆది శ్రీనివాస్ అని, అలాంటి వ్యక్తిని పట్టుకొని పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో తిరగలేక మొఖం చాటేసుకొని ఉన్న చల్మెడ లక్ష్మీ నరసింహా రావు విమర్శించడం సిగ్గుచేటని, తమ నాయకులను విమర్శించే హక్కు ఆయనకు గాని, వారి నాయకులకు లేదని, గత పదేండ్లతో పాటు, అసెంబ్లీ ఎన్నికల తరువాత నియోజకవర్గానికి దూరంగా ఉంటూ అమావాస్య, పౌర్ణమికి వచ్చి పోతున్న వారు ఎవరో ప్రజలందరికీ తెలుసునని, అలాంటి ప్యారచుట్ నాయకులది తమ నాయకులను విమర్శించే స్థాయి కాదని, నిజంగా నియోజకవర్గాన్ని గాలికి వదిలేసింది ఎవరో అందరికి తెలుసునని అన్నారు. రైతులపై, రైతుల కష్టాలపై పూర్తి అవగాహన కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గత పదేండ్లలో ఏనాడు రైతు రుణమాఫీ చేయలేని బి.ఆర్.ఎస్ పార్టీ రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రుణమాఫీ చేస్తే, ఆయన స్ఫూర్తితో నేడు ప్రజాపాలనలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం కొరకు పరితపించే తమ నాయకులపై బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చేసిన అర్థంపర్థం లేని వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాంపల్లి మాజీ సర్పంచ్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బాలరాజ్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నాగుల నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, అంబాటి చందు తదితరులు పాల్గొన్నారు.

# తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**నంది మేడారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే - 22: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు తనిఖీ చేశారు. ప్రస్తుతం అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసినధాన్యాన్ని వెంటనే నమోదు చేసి,సంబంధిత మిల్లులకు తరలించాలని ధర్మారం మండలంలోని సెంటర్ ఇన్చార్జి లను ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ మే 22 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో బుధవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరూ పైన నిండుగా ఉండి సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్ దామోదర్ రావు సాయిరి మహేందర్ పొన్నం చంద్రయ్య గౌడ్ కోటగిరి విజేందర్ గౌడ్ రమేష్ దాసరి సతీష్ పడాల అజయ్ గౌడ్ అంజయ్య చంద్రయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో జడ్పీ సీఈవో సందర్శన

రాజన్న సిరిసిల్ల, మే 22, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాలను మంగళవారం జడ్పీ సీఈవో ఉమారాణి సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టాల్సిన పనులను పాఠశాలలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతులు, పాఠశాలల ఆవరణలో మరమ్మతులు తదితర పనులపై . త్వరితగతిన పూర్తి చేయాలని హెచ్ఎం లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, ఏఈ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల వైతాళికుడు బాగ్యరెడ్డి వర్మ

**కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, మే 22, (ప్రజాజ్యోతి): అణగారిన వర్గాలకు మెరుగైన విద్యను అందించి విద్యా విప్లవం సృష్టించి అనగారిన వర్గాల వైతాళికుడిగా ప్రసిద్ధిగాంచిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లాకలెక్టర్ పమేలా సత్పిత కొనియాడారు. డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మాతశిశు కేంద్రం వద్ద ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేసి మాహత్మ జ్యోతి రావు పూలే వారసత్వాన్ని కొనసాగించిన మహనీయుడని కొనియాడారు. . సమాజ నిర్మాణానికి అవిరళ కృషిసల్పిన మహానీయుడు భాగ్యరెడ్డి అని అట్టి మహనీయుల జీవిత చరిత్రను బాలబాలికలకు తెలియచెప్పాలని, వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి, తదితరులు పాల్గోన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి**



మెట్ పల్లి ప్రతినిధి మే 22 (ప్రజా జ్యోతి) : వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి కోనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కోనుగోలు కేంద్రాల్లో సకాలంలో గన్నీ సంచులను, లారీలను సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం కారణంగా రైతులు ధాన్యం రాశుల కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నందున జాప్యాన్ని నివారించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని తూకం వేసిన అనంతరం రైతులకు తక్ పట్టి కోనుగోలు రసీదును తప్పనిసరిగా ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తప్ప, తాలు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు

# నూటికి నూరు శాతం పూర్తి కావాలి

**ఇది మాస్కూల్ అని బావించి పనులు చేపట్టాలి**
**రేపటి కొరకు ఇప్పుడే సంసిద్ధంగా కావాలి**
**అమ్మఆదర్శపాఠశాల పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : పాఠశాలలో ఎటువంటి లోపాలు లేకుండా విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలతో కూడిన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు నూటికి నూరు శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సతపతి అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ, ఆర్ అండ్ బి. మరియు ప్రత్యేకాధికారులతో అమ్మ ఆదర్శపాఠశాల అభివృద్ధి పనుల ప్రగతి, మంచినీటి సరఫరా, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తొ కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలను బడిబాట కార్యక్రమం కొరకు ముందుగానే సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో 345 పాఠశాలల్లో అమ్మఆదర్శపాఠశాల పనులకు శ్రీకారం చుట్టగా కొన్ని పాఠశాలలో పనులలో నిర్వహించే పనులలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం ఉండడం లేదని, పనులను పూర్తి చేయడంలో అధికారులు పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలని ఆమె సూచించారు.. మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలైన మంచి నీరు, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టి సత్వరం పూర్తయ్యేలా మండల ప్రత్యేక అధికారుల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.. పనుల్లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. పాఠశాల గదులు, ప్రాంగణాలు ఆక్రమణకు గురికాకుండా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. అమ్మఆదర్శ పాఠశాల పనుల కొరకు నిధులను సమకూర్చడం జరిగిందని, వాటిని సక్రమంగా వినియోగించి చేపట్టిన పనులు, తద్వారా వినియోగించిన నిధుల వివరాలను యంఈఓ లు, హెచ్.ఎం. లు దృవీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎంతమాత్రం ఉపేక్షించనని హెచ్చరించారు. ప్రభుత్వం సంకల్పించి చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను మీకు సంబంధించినవి గానే భావించాలని అప్పుడే నిర్దేశించుకున్న విజయాన్ని సాధించగలమని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టే ప్రతి పని అది ఎంత వరకు పూర్తిచేయడం జరిగింది అనే వివరాలను రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి కొరకు జరిగే ప్రతి పనిని తమ స్వంత పనిగా బావించి ప్రదానోపాద్యాయులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా ఎకరూప దుస్తుల తయారు కావాలని వాటిని హెచ్ ఎం లు పర్యవేక్షించాలని. దుస్తుల తయారీలో నాణ్యతను తప్పక పాటించాలని ఆయన సూచించారు. జూన్ 10 లోగా పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమే అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, అమ్మఆదర్శ పాఠశాలలకు సంబంధించిన ప్రతి పనిని రికార్డులలో నమోదు చేయాలన్నారు. వేసవి సెలవులు పూర్తిచేసుకొని తిరిగి పున:ప్రారంభం అయ్యే నాటికి ఏ పని పెండింగ్ లేకుండా ఉండాలన్నారు. సివిల్ త్వరగా పనులు పూర్తిచేసినట్లయితే, పెయింటింగ్ పనులు ఎజెన్సీలు చేపడతాయని తెలిపారు. పాఠశాలల వద్ద బయో ఫెన్సింగ్ చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇంకా ఏవైన సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ జనర్దన్ రావు, ఈఈ ఆర్ అండ్ బి శ్రీనివాస్, ప్రత్యేకాధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గోన్నారు.

# అణగారిన వర్గాలకు దిక్సూచి గా భాగ్య రెడ్డి వర్మ



గోదావరిఖని, మే 22 (ప్రజా జ్యోతి) దేశంలోని అణగారిన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ అని పలువురు నాయకులు అన్నారు.తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్ లో మాదరి భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ కు సమకాలికుడిగా పేరున్న భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ స్టేట్స్ నిజాం పాలన కాలంలో అనగారిన వర్గాల కు విద్య సాంస్కృతిక, రాజకీయ చైతన్యం కోసం కృషిచేసిన మహోన్నతుడన్నారు, దళిత వర్గాల కోసం మొదటిసారిగా హైదరాబాద్ స్టేట్స్ లో పాఠశాలలు నెలకొల్పి విద్యను అందించిన భాగ్యరెడ్డికి నిజాం ప్రభుత్వం వర్మ పేరిట బిరుదు ఇచ్చి సత్కరించిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు.అణగారిన దళిత వర్గాల కోసం భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలను కొనియాడారు.అంతకు ముందు వారు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ లీగల్ సెల్ అధ్యక్షురాలు ఎం.వరలక్ష్మి , జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా రామగుండం కార్పొరేషన్ నాయకులు కొంద్ర వెంకటేష్, పెరిక రవి, కాజీపేట పోచం, గద్దల నవీన్ పాల్గొన్నారు.

## ఖాజా మొయినుద్దీన్ కు మహా మయూర పురస్కారం

మంథని, మే (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ మౌలాలి సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఏఎన్ఎస్ 24 టీవి, త్రీడి ఆర్ట్ లో ప్రపంచ ప్రఖ్యాతిగా పేరు గాంచిన సింగారపు శివరామ కృష్ణా అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మహా మయూర ప్రతిభా పురస్కార కార్యక్రమం లో మంథనికి చెందిన అంతర్జాతీయ అవార్డు గ్రహీత ఎండి.ఖాజా మొయినుద్దీన్ కు పలు ప్రముఖుల చేత మహా మయూర ప్రతిభా పురస్కారం అందజేశారు. కరోనా సమయంలో భారతదేశ వ్యాప్తంగా లైవ్ విడియో కాన్ఫరెన్స్ ద్వారా రమజాన్ ఉపవాస దీక్షలో ఉంటూ ఖాజా మొయినుద్దీన్ మాతృ భాష ఉర్దూ అయినప్పటికీ తెలుగులో నిర్విరామంగా 188 నిమిషాలు అనర్గళంగా ప్రసంగించడం చాలా గొప్ప విషయమని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ వేలు ఆనంద చారితో పాటు పలువురు సినీ ప్రముఖులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అధినేత డాక్టర్ చింతపట్ల వెంకట చారి, మల్కాజ్ గిరి జడ్జి బురుగుల మధుసుదన్, పరెడి కామెడీ ఫేమ్ సింగర్ గురుస్వామి, స్టార్ మా సూపర్ సింగర్ వెంకటేష్ లు ఎండి.ఖాజా మొయినుద్దీన్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభా పురస్కారం అందుకున్న ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ శివరామ కృష్ణా పట్టుదల కృషి విజయం చూశాక ఏదో ఒకటి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగానన్నారు. మనిషిలో పట్టుదల ఉంటే పాతాళం లో ఉన్న పైకి రావొచ్చన్నారు.



## వైభవంగా లక్ష్మి నృసింహస్వామి కళ్యాణోత్సవం





కోరుట్ల టౌన్, మే22 ( ప్రజాజ్యోతి) కోరుట్ల పట్టణములో రవీంద్ర రోడ్ నందు గల లక్ష్మి నృసింహ స్వామి దేవాలయం లో నృసింహ జయంతి ని పురస్కరించుకొని పట్టణ పురోహితులు పాలేపు రామశర్మ వైదిక నిర్వహణలో లక్ష్మి నృసింహ కళ్యాణం నిర్వహించారు ముందుగా పుణ్యావాచనం కలశ స్థాపన చేసి స్వామివారికి పల పంచామృతాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జంబర్తి రమేష్ , ఎల్ల మహేష్ , జంబర్తి నరేందర్ తదితర భక్తులు పాల్గొన్నారు